నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 5 జూన్ 2023



మురళీకృష్ణ కు ఘన సన్మానం

బాలానగర్ : గతంలో బాలానగర్ తహసీల్దారుగా పనిచేసిన మురళీకృష్ణ. ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి వచ్చింది. ఆదివారం హైదరాబాద్ లో ముదిరాజ్ ముద్దుబిడ్డ తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన చెక్కల మురళీకృష్ణ ముదిరాజ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందినందుకు తన నివాసంలో ఘనంగా శాలువా బొకేతో పలు నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అందే బాబయ్య ముదిరాజ్, చెక్కల శ్రీశైలం ,ముదిరాజ్ రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు చెట్ల శంకర్ ముదిరాజ్ ,మాజీ బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి రాకల రవికుమార్ ముదిరాజ్ ,మేప జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల బాల్ రాజ్ ముదిరాజ్ ,ఫరూక్ నగర్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

మాల విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు 2023

మహబూబ్ నగర్ : మాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం పదవతరగతి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం నందు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు బండి రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 06-06-2023 వరకు పదవతరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 7 పాయింట్లు పైన సాధించిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు 600 పైన మార్కులు,పైన సాధించిన విద్యార్థులు క్రింద కన బరిచిన నెంబర్లకు వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు. పూర్తి వివరాలు సెల్ నెంబర్లు: 9849775923. ,8464894035 ను సంప్రదించాలన్నారు.

కార్యాలయాల ముస్తాబు

- కొల్లాపూర్‌కు 6న సీఎం రాక
- విద్యుత్ కాంతులతో ముస్తాబైన కలెక్టర్,ఎస్పీ సమీకృత కార్యాలయాలు
- భారీ హెూర్డింగులతో ముస్తాబవుతున్న ప్రధాన రహదారులు
- అన్ని రంగులతో సింగారించుకున్న కొల్లాపూర్ చౌరస్తా
- లక్షన్నర మంది లక్ష్యంగా బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు
- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రత్యేక దృష్టితో భారీ ఏర్పాట్లు



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ చరిత్రలో నా భూతో నా భవిష్యత్తు అన్న విధంగా ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కొల్లాపూర్ చౌరస్తాలోని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత భవన సముదాయం, జిల్లా పోలీసు సమీకృత భవన సముదాయాలను ప్రారంభించనున్నారు.అదేవిధంగా జిల్లా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. తదనంతరం మార్కెట్ యార్డు కు సమీపంలో వెలమ సంఘం ఫంక్షన్ హాల్ పక్కన భారీ బహిరంగ సభకు మైదానాన్ని చదును చేశారు. భారీ యంత్రాలతో ఐదు రోజులుగా ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. 1,50,000 మందిని తరలించాలన్న లక్ష్యంతో సభా ప్రాంగణాన్ని తీర్చిదిదుతున్నారు. అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశాలు ఉండడంతో వాహనాలకు పార్కింగ్ ఇతర వసతులను ఘనంగా కల్పిస్తున్నారు. వేదిక వద్ద ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. భార్య హెూర్డింగ్ లతో కొల్లాపూర్ రహదారి తో పాటు అచ్చంపేట రహదారి నాగర్ కర్నూల్ పట్టణానికి వెళ్లే రహదారులకు ఇరువైపులా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఫోటోలతో కూడిన భారీ హెూర్డింగ్ లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు నాగర్ కర్నూల్ నియోజక వర్గ అభివృద్ధిని తెలిపే విధంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ లతో కూడిన హెూర్డింగ్ లను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గాని కి ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ప్రజల సౌలభ్యం కోసం పరిపాలన సౌలభ్యం కోసం సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనం, పోలీసు సమీకృత కార్యాలయ భవనాన్ని, ట్యాంక్ బండ్ తో పాటు అగ్రికల్చర్ పాలిటెక్నిక్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల వంటి భారీ అభివృద్ధి పథకాలను అందించినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారిని కృతజ్ఞతాపూర్వకంగా ధన్యవాదాలు తెలుపడానికి ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ కు మరిన్ని వరాల జల్లులు అందిస్తారనే ఆశతో ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకే ఇచ్చిన అభివృద్ధిని చూసిన ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు తరలివచ్చి కృతజ్ఞతా భావాన్ని చాటుకోవాలని ఆశతో ఉన్నారు. విద్యుత్ కాంతులతో అలంకరించిన కలెక్టర్ కార్యాలయం అధునాతన టెక్నాలజీ ఉపయోగించి ఎస్పీ కార్యాలయాన్ని రూపుదిద్దారు.





జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కొల్లాపూర్ చౌరస్తాలోని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత భవన సముదాయం, జిల్లా పోలీసు సమీకృత భవన సముదాయాలను ప్రారంభించనున్నారు. అదేవిధంగా జిల్లా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. తదనంతరం మార్కెట్ యార్డు కు సమీపంలో వెలమ సంఘం ఫంక్షన్ హాల్ పక్కన భారీ బహిరంగ సభకు సీఎం హాజరౌతున్నాట్టు ఎమ్మెల్యే చేప్పారు.

కొల్లాపూర్ సభకు భారీగా తరలిరావాలి



నాగర్ కర్నూల్ నియోజ కవర్గానికి అభివృద్ధి ఫలాలను అందించిన మన ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు కి కృతజ్ఞత తెలుప డానికి భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలను కోరారు. నా భూతో భవిష్యత్తు అన్న విధంగా లక్ష మందితో భారీగా స్వాగతం పలికేందుకు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ ప్రజలు ఆశించని అభివృద్ధిని అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ధన్యవాదాలు తెలవడానికి స్వచ్ఛందంగా రావాలి.

మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్ జిల్లా

మండలస్థాయిలో తైక్వాండోను అభివృద్ధి చేయాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మండలస్థాయిలో తైక్వాండో క్రీడను అభివృద్ధి చేయాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ అన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.సాయిలు, సీనియర్ మాస్టర్ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీపీ హెచ్ఎస్ లో వేసవి తైక్వాండో శిబిరంలో భాగంగా ఆదివారం ప్రత్యేక శిక్షణ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ జి.సాయిలు మాట్లాడుతూ తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 100 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో రెడ్ వన్ 3. రెడ్ బెల్ట్ లు 6, బ్లూ 5, బ్లూ వన్ 10, ఎల్లో వన్ 5. గ్రీన్ 5, ఎల్లో బెల్టులు 15 మంది విద్యార్థులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ సీనియర్ క్రీడాకారులు రవి, శ్రీరాం, శివకుమార్, బాలవర్షన్, రఫీ, అరవింద్, ప్రణవ్ సాయి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నవతెలంగాణ - హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటయ్య హాజరై మాట్లాడారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి మనగడ కొనసాగించాలంటే పర్యావరణం ముఖ్యమని అందుకు ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని సూచించారు. నాటిన ప్రతి చెట్టుని బాధ్యతగా పెంచాలని సూచించారు. ప్రభుత్వాలు పర్యావరణం పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలలో అడవులలో పోరంబోకు భూములలో చెట్లు నాటాలని సూచించారు.అలాగే ప్రతి దళిత కుటుంబాలకు ప్రభుత్వం మామిడి ఇతర పండ్ల చెట్లను పంపిణీ చేసి వారికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. నీరు నిల్వ ఉండేందుకు వాల్కట్టలు నిర్మించాలని సూచించారు. ఎక్కడినీరు అక్కడ ఆగి భూమిలోకి నీరు ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించి చెట్లు నాటాలని సూచించారు. బోరు బావులలో వృధా నీరు బయటకు రాకుండా భూమిలోకి ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య ,నాగన్న, వెంకటేశ్వరమ్మ, పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ- మిడ్జిల్

బైకు అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో విష్ణు అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై రామ్లాల్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ పట్టణానికి చెందిన విష్ణు వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామం నుంచి మహబూబ్నగర్కు తిరిగి వస్తుండగా మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో బైకు అదుపుతప్పి తలకు తీవ్ర గాయాలు అయినావని తెలిపారు. చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాములాల్ నాయక్ తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర విలువైనది

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్
- సమైక్య రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దయనీయం
- రాష్ట్ర సాధన ఉద్యమంలో పోలీసు కిష్టన్న త్యాగం మరువలేనిది
- పలుచోట్ల ర్యాలీలు
- ఘనంగా సురక్ష దినోత్సవం





నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాత్రనక పగలనక ప్రజల సేవకై కష్టపడి పనిచేసే పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎన్నో త్యాగాలు చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా... పోలీస్ సురక్ష దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అప్పనపల్లి ఫ్లై ఓవర్ వద్ద భారీ వాహన ర్యాలీని బెలూన్లు ఎగురవేసి, జెండా ఊపి మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అశేషంగా హాజరైన పోలీసులు, పట్టణ ప్రజలు బైకులు, కార్లు, ఇతర వాహనాల్లో ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడవునా ప్రజలకు మంత్రి ప్రజలకు అభివాదం చేస్తూ కదిలారు. ర్యాలీ అప్పన్నపల్లి, ఎనుగొండ, షాసాబ్ గుట్ట, న్యూ టౌన్, బస్టాండ్ సర్కిల్ మీదుగా తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. తెలంగాణ చౌరస్తాలో మంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు....సమైక్య రాష్ట్రంలో 24 గంటలు 365 రోజులు సేవలో అందించిన పోలీసులకు అప్పుడు కనీసం ఒక్కరోజు కూడా విశ్రాంతి తీసుకునే అవకాశమే గత పాలకులు ఇవ్వలేదని... రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసులకు ఉద్యోగ బాధ్యతల విషయంలో ఎంతో వెసులుబాటు లభించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు హెూంగార్డులకు నెలకు కేవలం రూ.5000 వేతనం ఏర్పడిన తర్వాత వారికి రూ.30 వేల జీతం వస్తున్నదని అన్నారు. 2014కు ముందు హైదరాబాద్ నగరంలో ఎప్పుడు కర్ఫ్యూ ఉంటుందో తెలియని భయంకరమైన పరిస్థితులు ఉండేవని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు రాజకీయాల కోసం, ముఖ్యమంత్రిని మార్చడం కోసం మతకలహాలు సృష్టించి అశాంతిని రాజేసేవారని అన్నారు. మహబూబ్ నగర్ లోనూ అలాంటి వాతావరణం ఉండేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో ఏనాడు అలాంటి ఘర్షణ వాతావరణమే లేకుండా చేయడంలో మన పోలీసుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. లక్షల కెమెరాలతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ దేశానికి ఆదర్శంగా నిలిస్తోందన్నారు. సింగపూర్లో ఆదర్శంగా తీసుకొని ఏర్పాటు చేసిన నార్కోటిక్స్ అండ్ డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థ ప్రపంచంలోనే ఎక్కడా లేని స్థాయిలో రూపొదిద్దుకొందన్నారు. సమైక్య రాష్ట్రంలో మహబూబ్ నగర్ జిల్లా వైశాల్యంలో ఎంతో పెద్దదని... అలాంటి పరిస్థితుల్లో కనీసం జిల్లా ఎస్పీని, కలెక్టర్ ను కలిసి తమ సమస్యను వివరించేందుకు కూడా అవకాశం కూడా లభించేది కాదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు చిన్న జిల్లాల ఏర్పాటుతో శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో సులభతరమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు అంటే భయం పోయి గౌరవం పెరిగిందని తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉండే పోలీసులు ఇంట్లో ఉండే బాధలు ఎవరికీ తెలియదన్నారు. ఫ్రెండ్లీ హెూలీసింగ్ తో పాటు తప్పు చేసిన వారిని ఘనంగా శిక్షించాల్సిందేనని మంత్రి పేర్కొన్నారు. చిన్నారులు, మహిళలపై వేధింపుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎక్సైజ్ పోలీసులు కుటుంబాలు అరికట్టడంలో కీలకపాత్ర వహించారని ఆపద సమయంలో అగ్నిమాపక పోలీసులు పాత్ర వేల కట్టలేనిదని తెలిపారు. జైళ్ల శాఖ, అటవీశాఖ పోలీసులు సైతం నిరంతరం ప్రజాసేవలో కష్టపడుతున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలు బాగుపడతారని, బడుగు బలహీన వర్గాలకు మంచి రోజులు వస్తాయని పోలీస్ కిష్టన్న ఉద్యమంలో అమరుడయ్యాడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన తర్వాత ఉప ఎన్నికల్లో కొందరి ఓటములతో స్తబ్దత వచ్చిన తరుణంలోనే 14 ఎఫ్ ద్వారా హైదరాబాద్ ను గుప్పిట పెట్టుకునాలని సమైక్యవాదుల కుట్రకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పోలీసు సోదరుల సహకారం మరువలేనిదని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాతే సిద్దిపేట సమావేశం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఉద్యమంలో ప్రతి సందర్భంలోనూ పోలీసులు తమకు సహకారం అందించి రాష్ట్ర సాధనకు చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సి లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టర్ జీ రవి నాయక్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ మహేష్, సీఐలు రాజేశ్వర్ గౌడ్, ప్రవీణ్, స్వామి,ఉన్నారు.



బాలానగర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోఅప్పన్న పల్లి ఫ్లైఓవర్ నుంచి మహబూబ్ నగర్ పుర వీధుల్లో పోలీసుల ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం సందర్భంగా చేపట్టిన వాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల రూరల్‌ఐ జములప్ప, బాలా నగర్ ఎస్సై జయప్రకాశ్ పిలుపు మేర కు ఆదివారం బాలానగర్ మండల టీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ సుప్ప ప్రకాష్ ఆధ్వర్యంలో బాలానగర్ మండలానికి చెందిన 60 మంది యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు. .

అన్ని పండుగలా సాంప్రదాయాలను గౌరవించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామాలల్లో నిర్వహిస్తున్న బొడ్రాయి కోట మైసమ్మ పండుగల సాంప్రదాయాలను గౌరవించాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చిల్వర్ గ్రామంలో బొడ్రాయి, కోటమైసమ్మ ప్రతిష్ఠపన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎంతో కృషి చేశారని తెలిపారు.గ్రామాలు బాగుంటేనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో కూడా బొడ్రాయి పండగలు ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారని తెలిపారు.గ్రామ ప్రజలందరూ పండగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామ దేవతలు చల్లగుంటనే పంటలు సమృద్ధిగా పండి తాయని, పశువులు ,మేకలు, గొర్రెలు ,ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, ఎంపిపి బరిగెల సుదర్శన్, జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, శ్రీనువాసులు గుప్త,సర్పంచ్ లు సంయుక్త రాణి జైపాల్ రెడ్డి, మధు సూధన్ రెడ్డి, రాధిక వెంకట్ రెడ్డి, నాయకులు బంగారు, నవీన్ చారి,శంకరయ్య గౌడ్, విరేష్,అశోక్,రమేష్,వెంకటయ్య గౌడ్ , హుస్సేను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పాలమూరు వలసల జిల్లా కాదు కవుల జిల్లా

- మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : పాలమూరు వలసల జిల్లా కాదు కవుల జిల్లా అని, ఇక్కడ వెలిసిన కవులు, రచయితలు ఎక్కడా లేరని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, యువజన సర్వీసులు, క్రీడా, సాంస్కృతిక శాఖామంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రముఖ కవి కె. లక్ష్మణ్ గౌడ్ రచించిన "వేగుచుక్క" కవితాసంపుటి ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పాలమూరు జిల్లా అంటే వలసల జిల్లా అని పేరుండేదని, ఇప్పుడు ఆ వలసలన్ని మాయమైపోయి వలసల జిల్లాకే వలసలు మొదలయ్యాయన్నారు. ఆనాడే సురవరం ప్రతాపరెడ్డి 354 మంది కవులతో గోల్కొండ సంచికను తీసుకొచ్చాడన్నారు. తొలి రామాయణం ఇక్కడే పుట్టిందన్నారు. సాహిత్యానికి నిలయం పాలమూరు జిల్లా అని, జిల్లా చరిత్రను తెలిపేలా కవిత్వం రాయాలని కవులను కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మణ్ గౌడ్ కవిత్వంలో విభిన్న వస్తువులు కన్పిస్తాయన్నారు. తనదైన శైలిలో కవిత్వం రాయడం లక్ష్మణ్ గౌడ్ ప్రత్యేకతన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహిత్యవేత్త, దూరదర్శన్ మాజీ సంచాలకులు డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ సమాజంలో మార్పును తీసుకురావడంలో కవిత్వం దోహదం చేస్తుందన్నారు. మంచి సమాజ నిర్మాణమే కవి లక్ష్యమన్నారు. ఆ దిశలో లక్ష్మణ్ గౌడ్ కవిత్వం నిలుస్తుందన్నారు. ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మణ్ గౌడ్ ఒకపక్క పాఠశాలను నడుపుతూనే మరోపక్క కవిత్వం రాయడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కాళోజి అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వర రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ సమీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సంయోజకులు, పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, జగపతిరావు, డాక్టర్ ఎస్.విజయకుమార్, బాదేపల్లి వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు హాజరయ్యారు.

క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : మంత్రి

నవతెలంగాణ -మహబూబ్ నగర్



రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హెచ్ బీ ఫంక్షన్ హాల్లో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఆదివారం 25వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ఆరోగ్యం కోసం క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. జహంగీర్ పాషా ఖాద్రీ 25 ఏళ్ల నుంచి వేలాదిమందికి కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. జిల్లా కేంద్రంలో పెద్ద పెద్ద కంపెనీలు వస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆరు మైనార్టీ గురుకులాలు, కళాశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1000 గజాల స్థలంతోపాటు రూ. 10లక్షలు కేటాయిస్తానని తెలిపారు. ఇక్కడ పోలీస్, ఎస్ఐ పరీక్షలు రాసే అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. ముగింపు వేడుకల సందర్భంగా విద్యార్థుల కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం వేసవి కరాటే శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాదీ, జేపీఐటీఐ అధ్యక్షుడు జఫర్ షా, కౌన్సిలర్లు ముస్తాక్ రషీద్, సాదత్ లీ, షేక్ ఉమర్, ఈద్గా కమిటీ అధ్యక్షులు తఫీ హుస్సేన్, నయీం ఇమ్రాన్, మహమ్మద్ అలీ సనా, కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, కార్యదర్శి అబ్దుల్ జకీ, ఉపాధ్యక్షులు హమీద్ అలీ, కోశాధికారి తిరుపతయ్య, సంయుక్త కార్యదర్శి ఉమర్, కరాటే మాస్టర్ కేశవ్ గౌడ్, బ్లాక్ బెల్టు విద్యార్థులు ఆర్ష జమీల్, నేహాఫాతిమా, ఉజేఫ్ షరీఫ్, తిరుపతి, మహేష్ , ఖాజాపాష, షరీఫ్, ఫర్హాన్, సాయిప్రణీత్, ఆది నవీన్ కుమార్, మహ్మద్ సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం శ్రీహనుమాన్ ఎకరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. సీపీఐ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ కోటకదిర నర్సింలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు రాణించాలని కోరారు. ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. బెల్టులు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. అసోసియేషన్ విద్యార్థులు రాష్ట్ర , జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ మాట్లాడుతూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో వరుణ్, సంతోష్ ఎల్లో బెల్ట్ లు, అభినయ్, మణికంఠ, అక్షిత రెడ్డి, సాహితి రెడ్డి ఆరెంజ్ బెల్ట్‌లు, కే.హరిక, రూప, సుజన బ్లూ బెల్ట్ లు, ఎం.యశ్వాంత్ మెరూన్ బెల్ట్ లు సాధించినట్లు తెలిపారు.కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ మాస్టర్ కే.అక్షయ వెంకట్రాంరెడ్డి, దేవారామ్, జి. శ్రీను, హరి, రామాంజనేయులు, సాంబశివుడు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వెంచర్‌కు శారదా పీఠాధిపతి భూమి పూజ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని చెన్నంగుల గడ్డ తాండ పరిధిలోని ఎక్కువైపల్లి గ్రామంలో ఒక వెంచర్ ను విశాఖపట్నానికి చెందిన శారదా పీఠాధిపతి వంతులు స్వరూపానందెంద్ర సరస్వతి మహాస్వామి ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు మేము సహకరించమని కొరారు. అందరు క్షేమంగా ఉండేందుకు మనకు సంబంధించిన వారు ఆహ్వానించినందుకు వచ్చామన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యజమానులు మహేశ్వర్ రెడ్డి , కాంత రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.





మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే ఆల పరామర్శ

నవ తెలంగాణ- కొత్తకోట

మండలంపరిధిలోని కని మెట్ట గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త సాగాపురం శ్రీనివాసులు అనారోగ్యం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. మనోధైర్యాన్ని కల్పించి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. అదేవిధంగా బోయ కర్రెన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.వీరితోపాటు ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు కనిమెట్ట గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజావాణి రద్దు

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశబ్ది ఉత్సవాలు జరుగుతున్నందున ఈ నెల 5వ తేదీన సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఫిర్యాదు దారులు ఈ విషయాన్ని గమనించాలని, వ్యయ ప్రయాసలకోర్చి కలెక్టరేట్ కు రావద్దని తెలియజేశారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామాల్లో వడదెబ్బకు గురై చెందిన సంఘటన చోటు చేసుకున్నది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జురు బీరయ్య (55)గ్రామంలో హరితహారం లో వాచర్ పని చేయడం జరుగుతుంది. శుక్రవారం రోజు పనికి వెళ్లి అస్వస్థకు గురి కావడం జరిగిందన్నారు. ఆదివారం బాత్‌రూంకి వెళ్లి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు మృతుడికి భార్య చెన్నమ్మ కుమారుడు ముగ్గురు కూతుళ్ల ఉన్నారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు రాజు

నవ తెలంగాణ - ఆత్మకూరు

జిల్లా కేంద్రాలలో సోమవారం అన్నీ కలెక్టరేట్ల ముందు ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కమిటీ సూచన మేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 2.64 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని ,ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచాలని ,పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలన్నారు.కొలతలతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం రూపాయలు 270 రూపాయలు చెల్లించాలన్నారు. రోజు కూలి 600 రూపాయలకు పెంచాలని పలు డిమాండ్ల సాధన కోసం ఐటి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని వివిధ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ భవనం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరణ

నవ తెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ భవనం ముందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి. మోహనకుమార్ యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సునీత, సీనియర్ సివిల్ జడ్జి రజని, జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, జానకి, బార్ అసోసియేషన్ కార్యదర్శి బాల నాగయ్య, ఉపాధ్యక్షులు కృష్ణయ్య అనంత్ రాజ్, కోశాధికారి ఎం. ఆంజనేయులు, సహాయ కార్యదర్శి మహిమూద్ స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ రాందూలి, కార్యవర్గ సభ్యులు రఘు, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, మహిళా ప్రతినిధి జయలక్ష్మి సీనియర్ న్యాయవాదులు బి. చంద్రశేఖర్ రావు, మోహన్ గౌడ్, శశిభూషణ్, భరతకుమార్,రామచంద్రా రెడ్డి, శ్రీనివాస చారీ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకిరువైపులా మొక్కలు..



నవ తెలంగాణ- వెల్దండ

ఈనెల 6 న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో వెల్దండ మండల కేంద్రం మీదుగా ఉన్న శ్రీశైలం హైదరాబాద్ జాతీయ దారికి ఇరువైపులా ఆదివారం సెలవు దినం సైతం అధికారులు , కార్మికులు మొక్కలు నాటారు. సిఎం రోడ్డు మార్గం గా ప్రయాణం చేస్తారనే ఉద్దేశంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో శ్రీనివాసులు , ఆయా గ్రామాల కార్యదర్శులు ఈ జి ఎస్ కార్మికులతో కలిసి మొక్కలు నాటారు.

రోడ్డు మరమ్మతుల కోసం నిధులు మంజూరు

- మెయింటెనెన్స్ కోసం ప్రయాణికుల సౌకర్యార్థం
- 30 లక్షలు నిధులు ఎమ్మెల్యే మంజూరు



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం రైల్వే ట్రాక్ నుంచి పెద్దరేవల్లి వరకు బీటీ రోడ్డు మరమత్తుల కొరకై ప్రభుత్వం నుండి డాక్టర్ ,సి. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తక్షణమే 30 లక్షల నిధులు ఆదివారం మంజూరు చేయించారు. బాలానగర్ ఉడిత్యాల వరకు డబుల్ బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని త్వరలోనే బాలానగర్ చిన్న రేవెల్లి వరకు బీటీ రోడ్డును మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు తాత్కాలికంగా మరమ్మతుల కోసం ప్యాచ్ వర్క్ లు చేయాలని నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మణ్ నాయక్ . మార్కెట్ చైర్మన్ రజిని జగన్ నాయక్ . బాలానగర్ రైతుబంధు చైర్మన్ గోపాల్ రెడ్డి , మాజీ ఏఎంసి డైరెక్టర్ సుదిని శివానందరెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లేష్ ఈ కార్యక్రమంలో రతన్, శ్రీనివాస్ రెడ్డి, జమీర్ పాషా, ఉడిత్యాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. .

పదేండ్లలో రైతుకు ప్రయోజనాలు,వైఫల్యాలు


నవతెలంగాణ- ఆత్మకూర్

గత పది సంవత్సరాలలో ఆత్మకూరు అమరచింత మండల పరిధిలోని రైతులు ప్రభుత్వం నుంచి వివిధ ప్రయోజనాలు ,వైఫలాలు కలుగుతున్నాయి.

కాల్వల ద్వారా సాగునీరు అందించడం

మండలాలకు ప్రక్కనగల జూరాల ప్రాజెక్టు నుండి వివిధ కాలువల ద్వారా వివిధ గ్రామాలకు సాగు నీరు అందించడం వలన పంట దిగుబడి పెరిగింది, నీరు సమృద్ధిగా రెండు పంటలు రైతులు పండిస్తున్నారు. రైతుబంధు సహాయం., గతంలో రైతులు పంటలు పండించేందుకు పెట్టుబడి నిమిత్తం మితికి డబ్బులు ఇచ్చే వారితో ఆశ్రయించి ఆశ్రయించేవారు. అయితే 2018 నుంచి కరీఫ్ పంట కాలం నుండి ప్రభుత్వం రైతుబంధు అందించడంతో రైతులు కొంత ప్రయోజనం పొందుతున్నారు.2022బి23 యాసంగి సీజన్ కు 9988 మంది 11, 93 ,34 ,854 రూపాయలు జమ చేసినట్లు వ్యవసాయ మండల శాఖ పేర్కొన్నది. అయితే ఇట్టి రైతుబంధు పథకం ప్రారంభంలో ఇటీ రైతుబంధు సహాయం ద్వారా భూస్వాములకు బాగుపడేందుకు ఉపయోగపడుతుందని పలు విమర్శలు వచ్చాయి. అయితే ప్రభుత్వ మాత్రం దాదాపు 80 శాతం మంది చిన్న, సన్నాకారు రైతులు ఉన్నారని చెప్పుకొచ్చారు. అయితే భూమి ఎక్కువగా ఉన్నవారు కుటుంబ సభ్యులతో ఒక్కొక్కరికి కొంత ,కొంత నమోదు చేయించారనేది అక్షర సత్యం.ఇలా చిన్న సన్నకారులు రైతులుగా మారి లబ్ది పొందుతున్నారు .భూమి లేని నిరుపేదలు వ్యవసాయం పని చేసేవారు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు వారికి మాత్రం ఎలాంటి ప్రయోజనం అందడం లేదు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం భూమిని పంపిణీ చేయాలని భూమిలేని రైతులు కోరుతున్నారు.

రైతు బీమా పథకం :తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం రైతు చనిపోతే రైతు కుటుంబానికి 500000 నేరుగా ఖాతాలో జమ చేయడం జరుగుతుంది.2022 సంవత్సరానికి గాను 30 మంది చనిపోతే దాదాపు 110,00,000 రూపాయలు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. ప్రస్తుత యాసంగి పంట నందు పంటలు వరి ,చేరుకు ,వేరుశనగ, పంటలు రైతులు పండిస్తున్నారు. ప్రధానమంత్రి కిసాన్ కేంద్రాల ద్వారా రైతులకు మందులను యూరియాను సబ్సిడీతో ఇవ్వడం జరుగుతున్నది.





వైఫల్యాలు : మండలాల్లోని వివిధ కాలువలు ద్వారా సాగునీటి రైతులకు అందిస్తున్న సందర్భంలో చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు సక్రమంగా పడటం లేదని నష్టపోతున్నట్లు తూంపల్లి వీరరాఘవపురం గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. గత వేసవి పంటనందు నీళ్ల సమృద్ధిగా రాకపోవడంతో ధర్నా కార్యక్రమాలు చేపట్టారు.

లక్ష రూపాయల రుణమాఫీ కాలేదు.,

ప్రభుత్వం ఇదివరకు ప్రకటించిన రైతు రుణమాఫీ లక్ష రూపాయలు రుణమాఫీ ఇంకా కాలేదని పలు రైతులు తెలిపారు .విషయాన్ని రైతులు బ్యాంకు దగ్గరకు వెళ్లి పరిశీలించుకుంటున్నారు.

ఉచిత మందుల పంపిణీ ఊసులేదు .,

గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన రైతులకు ఉచితంగా ఎరువులు మందులు పంపిణీ చేస్తామని ప్రకటించారని ఇదివరకు ప్రకటన ఆచరణలోకి రాలేదని ప్రభుత్వం రైతులు పేర్కొంటున్నారు.

పీఎం కిసాన్ లో కష్టాలు.,

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పంట పెట్టుబడి సహాయం రైతులకు అందరికీ సక్రమంగా అందడం లేదు, రైతు కష్టాలు పడవలసి వచ్చింది. ఇదివరకు ఇచ్చినట్లు మాదిరి కాకుండా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతుల యొక్క ఖాతాలను పేర్లను సరిచూసి డబ్బులు జమ చేస్తున్నారు. అందులో చాలామంది రైతులు ఖాతాలు ఈ కేవైసీ చేసుకోకపోవడంతో నిలుపుదలగా ఉన్నట్లు మరియు ఆధార్,బ్యాంకు బుక్ లోని పేర్లు సరిగా లేకపోవడంతో ఇలా సక్రమంగా లేని వారికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు వేయడం లేదు వీటిని సరి చేసేందుకు రైతులు కష్టాలు తప్పడం లేదు.

హామీలపై అధికారులను జనం నిలదీత

- సమావేశానికి సరఫరా విద్యుత్తును నిలిపిత
- లక్ష రూపాయల రుణమాఫీ కాలేదు

నవతెలంగాణ -ఆత్మకురు

రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సమావేశాలలో ప్రజలు గతంలో ఇచ్చిన హామీల గురించి అక్కడక్కడ నిలదీస్తున్నారు. ఇటీవల శనివారం ఓ గ్రామంలో జరిగిన రైతు దినోత్సవం సందర్భంగా గ్రామంలోని కాలనీ వాసులు దేవాలయ నిర్మాణ విషయంలో ఇచ్చిన హామీ అమలు నోచుకోలేదని సమావేశానికి ఆటంకం కలిగించారు .సమావేశానికి సరఫరా విద్యుత్తును నిలిపివేశారు .అదే విధంగా సమావేశం జరుగుతున్న సందర్భంలో లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని ,ఇటీవల వడ్లు అమ్మకాలకు అమ్మిన డబ్బులు ఇంకా రాలేదని ప్రస్తావించారు. అదేవిధంగా రుణమాఫీ విషయంలో అధికారులు,అధికార ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు 50,000 వరకు రుణమాఫీ అయిందని, లక్ష రూపాయల త్వరలో అవుతుందని చెప్పినా ప్రజలు వినకుండా గందరగోళం సృష్టిస్తున్నారు. అదేవిధంగా ప్రజలు సమావేశాలలో ప్రజలు ఇదివరకు కల్పించిన, పొందుతున్న పథకాల గురించి వినడం లేదు ,ఇప్పుడు ఏమి ఇస్తారు ఏమి హామీలు ఇస్తున్నారు



అనేది ప్రజలు వింటున్నారు. కావునఈ విషయం అధికార ప్రజాప్రతినిధులు గమనించాలి. వాటిపైనే దృష్టి పెట్టాలి భవిష్యత్తులో చేయబోయే పనుల గురించి వివరించినట్లయితే ప్రజలు వినే సందర్భంలో ఉన్నారు. సమస్యలు సహజంగా ఉంటాయి వాటిని శాంతియుతంగా, సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు కలెక్టర్ కార్యాలయం ధర్నా

నవతెలంగాణ - వీపనగండ్ల

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వి, కృష్ణయ్య , ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని దినాలు పెంచాలని రోజు కూలి 600 చెల్లించాలని 200 రోజుల పని దినాలు కల్పించాలని , కొత్త గ్రామపంచాయతీలో సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలు మెట్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి

నవతెలంగాణ -ఆత్మకూరు

. ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎద్దులను శుభ్రం చేసి, కొమ్ములకు రంగులు వేసి, అలంకరించి ఊరేగింపు చేశారు. కొన్ని గ్రామాలలో ఎద్దుల బండ్ల లాగు పోటీలు, గిరకలాగు పోటీలు, నిర్వహించారు. రైతులు దుక్కి దున్నడం, భూమిని దున్నడం ప్రారంభిస్తారు.ఏరువాక పౌర్ణం నిర్వహిస్తారు. ఈ పోటీలలో పలువురు పాల్గొన్నారు.



వంశీచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



వెల్దండ : ఏఐసీసీ కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీచందర్ రెడ్డి పేరిట ఉన్న కేకును కట్ చేసి కార్యకర్తలకు ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లెల్లో అభివృద్ధి పనులకు పరుగులు పెడుతున్నాయి : ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

నవతెలంగాణ- కొత్తకోట

పల్లెల్లో అభివృద్ధి పనులకు పరుగులు పెడుతున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తకోట మండలం విలియంకొండలో 20లక్షలతో పాఠశాల భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాచారమ్మ పేట గ్రామంలో 2కోట్ల 75లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభం, 20లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, సయ్యద్ అబ్దుల్ షా ఖాద్రి దర్గాలో కాంపౌండ్ వాల్ ప్రారంభం, 20 లక్షల తో నిర్మించిన రోడ్డు, బ్రిడ్జి, కల్వర్టు ప్రారంభం, అదేవిధంగా నాటవెల్లి పెద్ద తండాలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా



పామాపురం గ్రామంలో 20 లక్షలతో నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రామిరెడ్డి తో ఎమ్మెల్యే ఆల కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి వెళ్లిన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, నూతన గ్రామపంచాయతీ భవనాలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీసం లక్ష రూపాయలు కేటా యించే దుస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి కోట్ల నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. మంచి పని చేస్తున్న ప్రభుత్వానికి గ్రామ ప్రజల ఆశీర్వాదం ముఖ్యమంత్రి కేసీఆర్ కు, నాపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షులు వామన్ గౌడు, ఎంపీపీ గుంత మౌనిక, సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, పామపురం సింగిల్ విండో అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,భీమ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, శ్రీను జి, లక్ష్మణ్ నాయక్, గోవింద నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, గులాబీ గోవింద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఖర్చు లేకుండా ఆరోగ్యవంతమైన జీవితం

- ప్రతాపరుద్రుడి కోటపైన ట్రెక్కింగ్ నిర్వహించిన వాకర్స్

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

నయా పైసా ఖర్చు లేకుండా మన ఆరోగ్యాన్ని దివ్యంగా ఉంచే అద్భుతమైన ఔషధం వ్యాయామమని అచ్చంపేట వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చందునాయక్ అన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్ లో భాగంగా అచ్చంపేట వాకర్స్ క్లబ్ ధ్వర్యంలో నల్లమల్లలోని చారిత్రాత్మక చరిత్ర కలిగిన ప్రతాపరుద్రుడి కోటపైకి ట్రెక్కింగ్ నిర్వహించారు. అచ్చంపేట నుండి అధికారులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, యువకులు 70 మంది వరకు వాకర్స్ ప్రతాపరుద్రుడి కోటపైకి మార్నింగ్ వాక్ చేశారు. దాదాపు రెండు గంటలపాటు ట్రెక్కింగ్ కొనసాగింది. కోటపైన కనిపించే ఆకట్టుకునే ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ప్రకృతి ఒడిలో మార్నింగ్ వాక్ చేయడం



జీవితంలో మరిచిపోలేని గొప్ప అనుభూతి కలిగిందని అన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడం వల్ల దాదాపు 25 జబ్బుల నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. బిపి, షుగర్, గుండె జబ్బులు, క్యాన్సర్లు, మోకాళ్ళ నొప్పులు, మానసిక ఒత్తిళ్లు, ఆందోళన, డిప్రెషన్, అధిక బరువు తగ్గుతుందని అన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిడి నగేష్. జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ రమేష్, రామకృష్ణ, నరసింహ, భగీరనాథ్, రాములు, నిరంజన్, గ్రూప్ల నాయక్, బిచ్చ నాయక్, యాదగిరి, గణపతి, శ్రీనివాసులు, చందర్లాల్, ఝాన్సీరామ్, ఖదీర్, భాస్కర్, కిషన్, స్వామినాథం, అర్జున్ గౌడ్, శరన్ గౌడ్, శేఖర్, నిరంజన్, పుల్లయ్య, ఏతఃఅంజనేయులు, డాక్టర్ లింగాచారి, బసవయ్య, సేవియా, వెంకటేష్, నారాయణ, లక్ష్మణ్, గోపాల్, శ్రీను, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు పెంచాలి

- ఆదనపు కలెక్టర్ మనుచౌదరి



నవతెలంగాణ - తిమ్మాజీపేట
మండలంలోని చేగుంట గ్రామం అవెన్యూ ప్లాంటేషన్‌లో మరిన్ని మొక్కలను పెంచాలని అదనపు కలెక్టర్ మనుచౌదరి అధికారులకు సూచించారు. ఈ నెల 6న ప్రభుత్వ జిల్లా కార్యాలయాల ప్రారంభోత్సవానికి నాగర్‌కర్నూల్ విచ్చేస్తున్న సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆయన ఆదివారం చేగుంట గేటు వద్ద అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. సీఎం కేసీఆర్ భూత్పూర్ నా గర్కర్నూల్ ప్రధాన రహదారిలో వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికా రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆయన చేగుంట అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. ప్లాంటేషన్లో మరిన్ని మొక్కలు పెంచు కోవాలని ఆవంచ గ్రామ సమీపంలోని అవెన్యూ ప్లాంటేషన్ నుంచి200 మొ క్కలు తెప్పించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిపై ఉన్న గ్రామాలకు సంబంధించిన అవెన్యూ ప్లాంటేషన్ ను సీఎం పరిశీలించే అవకాశం ఉందని జిల్లా, మండలాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గుమ్మకొండ, మననాయక్‌తాండ సమీపంలో అవెన్యూ ప్లాంటేషన్‌ను అడి షనల్ డీఆర్డీ పీడీ కృష్ణ, ఎంపీడీవో కారుణ్యశ్రీ పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయనతోపాటు డీపీవో నర్సింగరావు, డీఆర్డీవే పీడీ కృష్ణ, డీఈ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి రవి, పలువురు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న



నవతెలంగాణ -తాడూరు
దళితుడి ఇంటిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. సైదులు ఇంటిపై దాడి చేసిన వారిని జావేద్, బతికే భాస్కర్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గుంతకోడూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుడైన అంతటి సైదులు ఇంటిపై దాడిచేసి కులం పేరుతో దూషించి అవమానపరిచిన అదేగ్రామానికి చెందిన జా వేద్, బతికే భాస్కర్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సైదులు ఇంటిపై అగ్రవర్ణాలు కర్రలతో దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గ్రామంలో అంటరానితనం కులవివక్షిత గుంత కోడూరులో కొనసాగుతుందని దీన్ని నిర్మూలించడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దళితులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు అంతటి నర్సింహ, అంతటి చంద్రయ్య, అంతటి మన్యం, అంతటి పరశురాములు, సైదులు, కృష్ణయ్య, లక్ష్మయ్య, బంగారయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్‌ల అందజేత



నవతెలంగాణ -కందనూలు
జిల్లా కేంద్రంలో ఆదివారం గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్‌లో విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్‌టెస్ట్ నిర్వహించారు. పంచెస్, కిక్స్ వంటి వివిధ విభాగాలలో విద్యార్థులు ప్రతి భకనబరిచి బెల్ట్‌సర్టిఫికెట్లు గెలుపొందారు. ఎల్లోబెల్ట్ గెలుపొందిన తాడూరు విద్యా ర్థులు మేఘన, పవిత్ర, వైష్ణవి, భాను, భానుతేజ, దినేష్ కుమార్, అరవింద్, జస్వం త్, ఎల్లోబెల్ట్ సాధించిన నాగర్కర్నూల్ విద్యార్థులు లోహిత, హితిక, సాగర్, అనుప్రి య, హన్విత్‌సాగర్ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి న ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ అబ్దుల్లాఖాన్ చేతులమీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ అందజేశారు. మాస్టర్ స్వాతి, మాస్టర్ వెం కటస్వామి, జిల్లాతైక్వాండో సెక్రెటరీ మాస్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

జిల్లా మత్స్య సహకార సంఘం ఏర్పాటు

నవ తెలంగాణ- కందనూలు



పట్టణంలోని సీఎన్‌రెడ్డి సేవాసధనంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు నిమిత్తం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లాలో ఉన్నటు వంటి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు హాజరై నూతన జిల్లా మత్స్య సహకార సంఘం ఏర్పాటు గురించి ఆమోదించారు. అలాగే 11మంది సభ్యులతో జిల్లా తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం, సింగోటం, కొల్లా పూర్‌కు చెందిన వాకిటి ఆంజనేయు లును చీఫ్ ప్రమోటర్‌గా ఎన్నుకున్నారు.

ఘనంగా ఏరువాక పండగ

కృష్ణ: మండలంలోని తంగడిగి గ్రామంలో ఏరువాక పండుగను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పాడి పశువులను రైతులు అందంగా అలంకరించారు. అనంతరం పోలమ్మ, మారెమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బక్షలు, కాయ కర్పూరం నైవేద్యంగా సమర్పించారు. రైతులు ఎద్దులను వివిధ రంగులతో అందంగా ముస్తాబు చేశారు. పలు గ్రామాల్లో సాయంత్రం ఎద్దులను గ్రామ పురవీధుల్లో ఉరేగింపు చేపట్టారు, గ్రామ చావిడి వద్ద ఎద్దుల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యం రావాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్త బాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట
తెలంగాణలో రైతు రాజ్యం రావాలంటే బహుజన రాజ్యం రావాలని బహుజన రైతు రాజ్యం జిల్లా అధ్యక్షులు కొత్త బాలు అన్నారు. ఆదివారం మండలంలోని గోరిట, చేగుంట గ్రామలలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి మాట్లాడారు. నాణ్యమైన పత్తి విత్తనాలు, కందులు, మొక్కజొన్న విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు బీఎస్‌పీ పార్టీ నాయకులు రాములు, చెన్నయ్య మల్లయ్య కొమురయ్య రైతులు ఉన్నారు.



భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్

నవతెలంగాణ -కందనూలు
జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, ఎస్పీ కార్యాలయానికి దేశిటిక్యాల గ్రామ ప్రజ లు తమ భూములు ఇచ్చారని ఆ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుక. ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో కొల్లాపూర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. భూమి కోల్పోయిన వారిలో అత్యధికంగా ఎస్సీ, బీసీలు ఉన్నారని వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కలెక్టర్ కార్యాలయంలో ఉండే ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన నిర్వాసితులను సరైన న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పరుశురాం, రాము, బాబు, మల్లయ్య, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు



శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు





- ఎస్పీ కే మనోహర్

నవతెలంగాణ- కందనూలు
జిల్లాలో పోలీసులు ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకొని వారి సమస్యలు పరిష్కరించడంలో విజయం సాధిస్తున్నామని జిల్లా ఎస్పీ కే మనోహర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలో సురక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాలను ప్రజలకు పలు కార్యక్రమాలతో అవగాహన కల్పిస్తూ వివరించారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూలు పోలీసులు ఫుట్ పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్పీ కే మనోహర్ జెండా ఊపి ప్రారంభించారు. నాగర్‌కర్నూల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ నాగర్‌కర్నూల్ ప్రధాన వీధుల గుండా ట్యాంక్ బండ్, బస్‌డిపో అంబేద్కర్ చౌరస్తా మీదుగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. ఈ సం దర్భంగా ఎస్పీ కే మనోహర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉ త్సవాలు ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్‌శాఖలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్‌వ్యవస్థ మొదటిస్థానంలోఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటుందన్నారు. పోలీస్ శాఖకు మొదటి ప్రాధాన్యత కల్పించి, నేడు చాలా మార్పులు తీసుకొచ్చారన్నారు. సీసీ కెమెరాలు, నూతన పోలీస్ భవనాలు, నూతన టెక్నాలజీ, పోలీస్ వాహనాలు ఇలాంటి అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. తను విధుల్లో చేరినప్పుడు సొంత వాహనాలతోనే విధులు నిర్వహించేందని, నేడు పోలీసుశాఖపై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపుతూ అధునాతన వాహనాలను సమకూర్చడంతో నేడు ప్రతిపోలీస్ చాలా సంతోషదాయకంగా అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. దేశ నేరవిభాగా నియంత్రణలో రెండోస్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. నేడు ప్రతి పోలీ స్‌స్టేషన్‌కి నూతన వాహనాలు అందించడంతో అవాంఛనీయ సంఘటనలకు చెక్ పెట్టడం జరిగిందన్నారు. పెట్రోబైక్‌లు,హైవే పెట్రోకార్‌లు ద్వారా పోలీస్ శాఖ చాలా ప్రమా దాలు అరికడుతుందన్నారు. రాష్ట్ర రాజధాని వేధికాగా పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి నేర నియంత్రణలో రాష్ట్రం అగ్రగ్రామీగ నిలిచిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాలవంటి సవాళ్లను ఎదుర్కునేందుకు జిల్లా పోలీస్‌శాఖ సర్వసన్నద్ధమై ఉందన్నారు. మహిళల భద్రత విషయంలోనూ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందన్నారు. ఈ నెల 6న మెరుగైన సదుపాయాలతో ఎస్పీ కార్యాలయ భవనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ ఎస్ మోతిలాల్, అదనపు ఎస్పీలు, సీ హెచ్ రామేశ్వర్, టి.భరత్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ- తెలకపల్లి
మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన సుశీల ఇటీవల అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి2లక్ష రూపాయలు మంజూరు చేయించి అందుకు సంబంధించిన ఎల్వోసీలెటర్‌ను ఆదివారం బాధి తకుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితకు టుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయసుధాకర్, మాజీ ఎంపీటీసీ బంగారయ్య, నాయకులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఉప్పునుంతల
మండలంలోని పెద్దాపురంలో తాళ్లబాలస్వామి కూతురు అనారో గ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని ఆదుకోవ డానికి గ్రామ సర్పంచ్ కొత్త శిరీషరవీందర్‌రావు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే సీఎం సహాయనిధి నుంచి రూ. లక్షా ఎల్‌వోసీ మంజూరు చేయించి ఆదివారం మండల బీఆర్ఎస్ అధ్య క్షుడు కొత్తరవీందర్‌రావు చేతుల మీదుగా బాలస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కేశవరావు, జగదీష్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో..



ఉప్పునుంతలలో..

బడిఈడూ పిల్లలను బడిలో చేర్పించాలి

నవ తెలంగాణ -తాడూర్
మండల పరిధిలోని ఆదివారం బడిబాటలో బడిఈడూ పిల్లలను బడిలో చేర్పించాలని ఇంటింటికీ వెళ్లి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. మండల వ్యాప్తంగా ఐతోల్, బలంపల్లి, తుమ్మల, సుగురు, మేడిపూర్, అల్లాపూర్ గ్రామా ల్లో పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో పా ల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఐతోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఆవులలక్ష్మణ్, ప్రధానో పాధ్యాయులు కట్ట శ్రీనివాస్‌రెడ్డి, అంతారం హెచ్ఎం శేషగిరి, విద్యార్థులు తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.



రాబోయే 25 ఏళ్లు బీఆర్ఎస్‌దే అధికారం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్
కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అంతర్గత పోరులో భాగంగా అధికారం కోసం మీలో మీరు కుమ్ములాడుతూ రేవంత్‌రెడ్డి పాదయాత్రకు దీటుగా బట్టి విక్రమార్క పాదయాత్రతో తన ఉనికిని చాటుకుంటున్నాడని, పాదయాత్రతో ఒరిగేదేమీ లేదని, పాదయాత్రలో తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. అసెంబ్లీ సమావేశాలలో భట్టి విక్రమార్క ఇచ్చిన నిర్మాణాత్మకమైన సలహాలకు, సూచనలకు స్పందించి మిమ్మల్ని ప్రసంగించడమే కాక ఆచరణలో పెట్టిన కేసీఆర్‌ను నేడు తన పాదయాత్రలో నోటికి ఏది వచ్చినట్టు అలా మాట్లాడడం తన స్థాయికి తగదని, రియల్ ఎస్టేట్ దందాలో, అడ్డదారుల్లో దుర్మార్గంగా కోట్లు గడించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఓటుకు నోటుతో కేసులో ఇరుక్కుని కోట్ల రూపాయల సంపాదించిన వ్యక్తి పీసీసీ అధ్యక్షుడు అయి నేడు కేసీఆర్‌పై ప్రతీకార చర్యగా తులనాడి అనుక్షణం ప్రసార మా ధ్యమాల్లో ఉనికిని పొందే రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని మీరు ఇలాంటి విమ ర్శలు చేయడం మీ స్థాయికి తగదని బట్టి విక్రమార్కను ఉద్దేశించి అన్నారు. తమ పాదయాత్ర పేరు మార్చి తమ పార్టీ అంతర్గతపోరు బాటగా నామకరణం చేసుకోవాలని బట్టి విక్రమార్కకు సూచించారు. ఈ నియోజకవర్గానికి 5 టీఎంసీల ప్రా జెక్టులు మంజూరై కేబినెట్ ఆమోదం పొందాయని త్వరలోనే వాటిని కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామని, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రతి సెంటుకు గజానికి సాగునీరు అందించి ఇక్కడి రైతాంగం రుణం తీర్చుకుంటామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి సెంటుకు గుంటకు సాగునీరు అందించే నిబద్ధత తమకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసిరాం, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షుడు పులిజాల రమేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు అపూర్వ స్పందన

- టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి

నవ తెలంగాణ- అచ్చంపేట
రాష్ట్రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతు ప్రజలను చైతన్యం చేయడానికి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో అపూర్వ స్పందన వస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు కచ్చితంగా గెలుస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రంగాపూర్‌లో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాదికి రెండులక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి రూ. 4 వేలు కేవలం రూ. 5 వేలకే వంటగ్యాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని గుర్తుచేశారు. ప్రభుత్వ విధానంతో బాధపడుతున్న బాధితులు ఏకమైతున్నారన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలకు సేవకులుగా ఉండాలని, కానీ కేసీఆర్ ప్రభు త్వం హయాంలో ఎమ్మెల్యేలు అసెంబ్లీ పెత్తందారీగా, ఎంపీలు పార్లమెంటు ని యోజకవర్గంలో పెత్తం దారులుగా వ్యవహరిస్తున్నారన్నారు. పెత్తందారుల పాల నకు ప్రజలు తిరస్కరిస్తు న్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. వెల్ఫేర్ సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యంచేస్తుందన్నారు. అడవిలో నివాసముంటున్న చెంచులకోసం ఏర్పాటుచేసిన ఐటీడీఏ, లంబాడా గిరిజన జాతి కోసం ఏర్పాటుచేసిన మాడా వెల్ఫేర్, గిరిజన కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొ రేషన్, హౌసింగ్ కార్పొరేషన్‌లను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. అచ్చంపేట అచ్చంపేటలో ఎన్నికల వేడి ప్రారంభమైం దని రైతులను ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడానికి ఉమామహేశ్వర, చెన్న కేశవ సాగునీటి ప్రాజెక్టులు అంటూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మోసం చేస్తున్నా రని ఆరోపించారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్, నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరసయ్యయాదవ్, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ- కందనూలు
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంతమందిని మాత్రమే రెగ్యూలర్ చేస్తూ కాం ట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను మొత్తాన్ని రెగ్యూలర్ చేశామని ప్రచారం చేసుకుంటుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రాష్ట్రకౌన్సిల్ సమావేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని శాఖలలో మాత్రమే కాంట్రాక్టు వాళ్లను రెగ్యూలర్ చేశారని చాలా శాఖలలో దాదాపు 70 వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వారిని మాత్రం విస్మరించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో ప్రతి ఒక్క కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని రెగ్యూలర్ చేస్తామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు కొంతమందిని మాత్రమే రెగ్యూలర్ చేయడం దుర్మార్గమని అన్నారు

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి

నవతెలంగాణ- కందనూలు



జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధానో ఉపాధ్యాయుడు మృతి చెందిన సం ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. బడిబాట కార్యక్రమ విధులకు హాజరయ్యేం దుకు ఆదివారం ఉదయం నాగర్‌కర్నూల్ నుంచి మేడిపూర్ గ్రామానికి బయలు దేరిన మేడి పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చారావు ఎండబెట్ల గ్రామం వద్ద తన ద్విచక్ర వాహ నానికి పంది ఢీకొ నడంతో ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు 108కి సమాచారం అందించిన జనరల్ ఆస్పత్రికి తరలించారు. తలకు బలమైన గాయం కావడంతో మెరు గైన వైద్యంకోసం హైదరాబాద్ తరలించి తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. వీరికి భార్య కూతురు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ -వంగూరు
మండలంలోని గాజర గ్రామానికి చెందిన నారాయణరావు ఇటీవల అనా రోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న ఎంపీ రాములు మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి రూ. 60 వేల ఎల్‌వోసీని మంజూరు చేయించి అందుకు సంబంధించిన ఎల్వోసీలెటర్‌ను ఆదివారం అచ్చంపేటలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బాధితకుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- వెల్దండ
కేంద్రానికి చెందిన పారిజాతం గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మంచం పైనుంచి లేవలేని స్థితిలో ఇబ్బందులు పడుతుంది. పారిజాత అనారోగ్య పరిస్థితిని ఆమనగల్లు రాఘవేంద్ర మెడికల్ షాప్ యజమాని పాపిశెట్టి రాము దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం ప్రజాతం పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతోపాటు పూరి రమేష్ తదితరులు ఉన్నారు.

వెల్దండలో బొడ్రాయి వార్షికోత్సవం



నవతెలంగాణ- వెల్దండ
మండల కేంద్రంలో ఆదివారం గ్రామస్తులు బొడ్రాయి వార్షిక వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి పండుగ చేసి సంవత్సరం సందర్భంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద గ్రామస్తులు నైవేద్యాల సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి గ్రామస్తులంతా పాడిపంటలతో విరజిల్లాలని గ్రామస్తులు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ దుస్తుల పంపిణీ

నవ తెలంగాణ- వెల్దండ
క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గానుగట్టుతాండ సర్పంచ్ పత్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని గానుగట్టు తండాలో యువకులకు గ్రామ సర్పంచ్ పత్యానాయక్ రూ.20 వేల ఖర్చుతో సమకూర్చిన క్రికెట్ కిట్లు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థాయి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాల్యానాయక్, లక్ష్మణ్ నాయక్, బిఖ్యానాయక్, మత్రు నాయక్, రాకేష్ పాల్గొన్నారు.



ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని నిరసన



ఊట్కూర్ : నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని ఏరువాక పౌర్ణమి సందర్భంగా మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఓ రైతు ఎద్దుపై రాసి రైతు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా రైతులకు సాగు నీరందించే జీవో 69 అమలు చేయడంతో పాటు పేట జిల్లా రైతులకు జీవో 69 ద్వారానే సాగునీరు సాధ్యం అని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిపిన రైతు దినోత్సవానికి సార్థకత చేకూరలంటే వెంటనే నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి



ఊట్కూర్ : మండలంలో ఏరువాక పౌర్ణమిని రైతులు, ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు, రైతులు తమ తమ ఎద్దులకు శుభ్రంగా స్నానం చేయించి రంగులు వేసి ముస్తాబు చేశారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎద్దులను ఊరేగించి, పరిగెత్తించారు. ఏరువాక తాడును తెంచి ఉత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ సారీ వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు వేడుకున్నారు.

మరికల్ : ఏరువాక ఉత్సవాలు మండల కేంద్రంలో ఆదివారం



హనుమాన్ వాడ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీగా పాడిపశువులకు, అలంకరణ చేసి ,ఏరువాక ఉత్సవాలు మండల కేంద్రం, మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె. గోవర్ధన్, సంజనుల మోహన్‌రెడ్డి ,ఎంపీటీసీ సీమ గోపాల్ , సుజాత శ్రీనివాసులు, రామస్వామి, కొండారెడ్డి, గొల్ల కృష్ణయ్య, గ్రామస్తులు ,యువకులు, మహిళలు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

వైభవంగా బండలాగుడు పోటీలు



ధరూర్ : ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో నిర్వహిస్తున్న బండ లాగుడు పోటీలను కేటి దొడ్డి మండల జెడ్పీటీసీ కే. రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన ఎడ్ల జతల యజమానులకు బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా జెడ్పీటీసీ కే. రాజశేఖర్ రూ.25000,రెండో బహుమతిగా సర్పంచ్ సువర్ణమ్మా రూ.20,016, మూడో బహుమతి ఎంపీటీసీ గోవింద్ రెడ్డి రూ.15016, నాలుగో బహుమతి రాయచారు అయ్యప్ప రూ.10,016, అయిదో బహుమతి సింగిల్ విండ్ డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి 5016, ఆరో బహుమతిని భాస్కర్ రూ. 3016ల నగదును అందజేశారు. సౌండ్ సిస్టం దాత నడిగడ్డ పోరాట సమితి నాయకులు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మమ్మ, గ్రామస్తులు రఘునాథ్ రెడ్డి, డీలర్ కృష్ణ రెడ్డి, జంబయ్య, ధనుంజయ, సాయన్న, జీ కే గోవర్ధన్, హంలిగప్ప, ఎర్ర గోవింద్, పీకే మల్లేష్, ఉపేంద్ర గౌడ్, హెూటల్ భీమేష్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆన్ లైన్ వద్దు .. ఆఫ్ లైన్ ముద్దు

ధరూరు : ఆన్ లైన్ స్టాంపులు వద్దు - ఆఫ్ లైన్ స్టాంపులు ముద్దు అనే నినాదంతో గద్వాల్ జిల్లాలోని స్టాంప్ వెండర్స్ మొత్తం ఆన్లైన్లో నెట్ సరిగ్గా పనిచేయక పడే ఇబ్బందులు, కంప్యూటర్ లేని ఇబ్బందులు, చదువు లేని ఇబ్బందులు, పలు విషయాలపై ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లాలో రిజిస్ట్రేషన్స్ స్టాంప్ వండర్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. రెండు రోజుల కిందట మీటింగ్ ఉంటుంది అని చెప్పినట్టుగా గద్వాల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏరియాలో సీనియర్స్, జూనియర్స్ స్టాంప్ వెండర్స్ సమావేశమై చాలా సేపు చర్చించుకున్నట్లు అధికారి తెలిపినట్లు యూనియన్ వారు తెలిపారు చివరకూ అందరూ కలిసి సోమవారం ఉదయం 11గంటలకు సబ్ రిజిస్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వాల్సి ఉంటుందని, విధిగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టాంప్ వెండర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి సభలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్‌ను కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి సభ పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రగతి సభకు ప్రముఖులు హాజరు కానున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సభకు అధిక సంఖ్యలో విద్యుత్ అధికారులు పాల్గొనేటట్లు చూడాలని కోరారు. వచ్చినవారికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శాంతిభద్రతల పరిరక్షణలో.. పోలీసులు నంబర్‌వన్

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

నారాయణపేట టౌన్ : శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు సురక్ష దినోత్సవం సందర్భంగా ఎస్పీ కార్యాలయం నుంచి పోలీసులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ వాహనాలతో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని మక్తల్ ఎ మ్మెల్యే, ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎస్పీ కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీస్, సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందా లంటే శాంతిభద్రతలు ఎంతో అవసరమని అన్నారు. అప్పుడే పారిశ్రామికంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుం టుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు సమ కూరుస్తున్న అధునాతన వసతులతో తెలంగాణ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నేటి సమాజంలో కొత్త కొత్త పద్ధతుల్లో నేరాలు చోటుచేసుకుంటుండగా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీసులు సైతం నేరాల నియంత్రణకు విశేషంగా కృషి చేస్తున్నారని



ప్రశంసించారు. ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించారు. అందులో పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, షీ టీం పోలీసులు, కళాబృందం వారు ప్రజలకు అవగాహన కల్పించారు. దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు పట్టుకోవడానికి ఫింగర్ ప్రింట్స్ యూనిట్ ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను, ఐటీ కోర్ టీంనూ తన టెక్నాలజీ ఉపయోగించే విధానం, జిల్లాలో పోలీసులు వైర్లెస్ కమ్యూనికేషన్ జరిపే విధానం, మాదకద్రవ్యాలు పట్టుకోవడనికి, దొంగతనాల నిర్మూలనకు ట్రైనింగ్ పొందిన డాగ్స్, బాంబు డిస్పోజల్ టీం పరికరాలు, జిల్లా పోలీస్ ఉపయోగించే వాహనాలు, పెట్రోల్ కార్ వాహ నాలు, ట్రాఫిక్ పోలీసులు ఉపయోగించే పరికరాలు తదితర స్టాల్స్‌ను ఎస్పీ ప్రారంభించి వీక్షించారు.



అనంతరం ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు సురక్ష దినోత్సవం నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాన్ని సమర్థవంతమైన సేవలను వివరించే విధంగా నారాయణపేట జిల్లాలో పోలీసులు ఉపయోగించే వివిధ టెక్నాలజీనీ, జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ వింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌ను నియంత్రించడం జరుగుతుందన్నారు. షీ టీమ్, పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, క్లూస్ టీం, ఐటీ కోర్ టీం ద్వారా ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి దొంగతనాలు జరిగినప్పుడు టెక్నాలజీ ఆధారంగా దొంగలను పట్టుకోవడం జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కే సత్యనారాయణ, వెంకటే శ్వంరావు, సీఐ లు రవి బాబు, సీతయ్య, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్, ఎస్ఐలు, పోలిసు సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం పోలీసు పెట్రోకార్స్, బ్లూ కోల్ట్స్ వాహన ర్యాలీని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి అలంపూర్ ఎమ్మెల్యే వీ.ఎం.అబ్రహం.. జిల్లా ఎస్పీ సృజన ర్యాలీ ప్రారంభించి, శాంతి కపోతాలను ఎగుంవేశారు. ఈ కార్యక మంలో డీఎస్పీ,సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





క్యాతూర్‌లో డబుల్ బెడ్రూం ప్రారంభం

- మంత్రి నిరంజన్ రెడ్డి

అలంపూర్ : మండలంలోని క్యాతూర్‌లో రూ. 125 లక్షలతో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్‌లను మంత్రి నిరంజన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే అబ్రహం ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అబ్రహం అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అత్యంత పేదవారిని డబల్ బెడ్ రూమ్ పంపిణీకి లబ్ధిదారులుగా అధికారులు గుర్తించారని వారికి డబల్ బెడ్ రూమ్ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మరో ఐదు నెలల్లో గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు మూడు లక్షలు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గంలో 3వేల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణలో కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాలు కాలంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కెసిఆర్ ప్రభుత్వం రైతుబంధు, కళ్యాణ్ లక్ష్మి, రైతు బీమా వంటి పథకాలు చేపట్టిందన్నారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కెసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన కొనసాగిస్తుందని, రైతు చనిపోతే ఐదు లక్షలు ఇస్తుందని, కళ్యాణ లక్ష్మి ద్వారా 1లక్ష 116 రూపాయలు ఇస్తోందని, కెసిఆర్ కిట్టు కంటి వెలుగు వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు.



క్యాతూర్ గ్రామంలో రూ.26 కోట్ల రూపాయలతో లిఫ్ట్, హాస్పిటల్ భవనము,సీసీ రోడ్లు నిర్మించుకున్నామని రానున్న కాలంలో గ్రామం మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభాష్ నాయుడు, సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ బేగం, మున్సిపల్ చైర్పర్సన్ మనోమా, ఎంపీటీసీ, ఏడి సక్రియ నాయక్, మండల వ్యవసాయ అధికారిని అనిత, అనురాధ పాల్గొన్నారు.

సీపీఎం వినతి..

ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని సీపీఎం వినతి.. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆ కాలనీలో ఉన్న పేదలు గృహలక్ష్మి ద్వారా ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని, అసలైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మంత్రి నిరంజన్ రెడ్డికి సిపిఎం గ్రామ కార్యదర్శి బంగారు రఫీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

12న గద్వాలకు సీఎం కేసీఆర్ రాక : ఎమ్మెల్యే

- సీఎం బహిరంగ సభ వాల్‌పోస్టర్ల విడుదల



ధరూరు : ఈ నెల12న గద్వాలకు సీఎం కేసీఆర్ విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సీఎం సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే, ప్రజాప్ర తినిధులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 12 తేదీన సీఎం కేసీఆర్ గద్వాల పర్యటన సందర్భంగా గద్వాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యా లయం , పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా 12న మధ్యాహ్నం 3:00 గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ రోడ్ దగ్గర భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ స భ్యులు, ప్రజలు, రైతులు మహిళలు గ్రామాలు, వార్డుల నుంచి పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీ.ఎస్ కేశవ్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు నరహరి శ్రీనివాసులు, కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్వర్ రెడ్డి, వంశీ, కురుమన్న, ధర్మ నాయడు, గద్వాల్ మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు ఖండన : తెలంగాణ క్రాంతిదల్

ధరూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌పై పెట్టిన అక్రమ అరెస్టులను తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర నాయకులు నాగేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర నాయకులు నాగేష్ యాదవ్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల కింద గద్వాల్ నియోజక వర్గంలో ఒక చిన్న సమస్యను పెద్దదిగా చూయించి బహుజన గొంతుక తెలంగాణ ఉద్యమకారుడిగా, జిల్లా ఉద్యమ నాయకుడిగా, అనేక సామాజిక పోరాటాల్లో పాల్గొ ంటూ .. సీడ్ పత్తి ఆర్గనైజర్లు చేస్తున్నటువంటి అన్యాలను అక్రమాలను ఎండగడుతూ వారికి న్యాయం జరిగేలా పోరాటం చేస్తున్నటువంటి వ్యక్తి నడిగడ్డ హక్కుల పో రాట సమితి కార్యాలయంపై దాడి, ఆయనతో పాటు అనుచరుల వాహనాలను ధ్వంసం చేయడం సరైందికాదన్నారు. గొంగళ్లను రాజకీయంగా ఎదుర్కొనే శక్తిలేకపే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మనుషులు ఇక్కడి పోలీసు వారు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇరువర్గాలు కేసులు పెట్టినప్పటికీ కనీసం విచారణ చేయకుండా రంజిత్ కుమార్‌పై ఆయన అనుచరుల మీదనే అనేకమైన సెక్షన్లు పెట్టి కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ క్రాంతి దళ్ దీన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పోలీసు వారు టీఆర్ఎస్ మనుషులుగా వ్యవహరించకుండా కృష్ణమోహన్ రెడ్డి అనుచరుల మీద కూడా కేసు నమోదు చేయాలని దీనికి ప్రోత్సహించినటువంటి కృష్ణమోహన్ రెడ్డిని కూడా ప్రతి వాదిగా చేర్చి ఆయనపై కూడా కేసు నమోదు చేసి సామాన్యులకు నమ్మకం కలిగించేలా పోలీస్ వ్యవస్థ ఉండాలని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర కమిటీ భవిష్యత్ కార్యాచరణ చేపట్టి నిరసన, ధర్నాలు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర నాయకులు గౌనింటి వీరేష్, రాముడు,రాంరెడ్డి వినోద్చారి ఈశ్వర్, గోవిందు యాదవ్, రామంజి, శివన్న తదితరులు పాల్గొన్నారు.



నూతన ఆలయం ప్రారంభం



గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలో నూతనంగా నిర్మించిన మారెమ్మ దేవాలయాన్ని సర్పంచుల సంఘం గట్టు మండల అధ్యక్షుడు సర్పంచ్ బాసు హనుమంతు నాయుడు ఆదివారం ప్రారంభించారు.రూ.15 లక్షల వ్యయంతో తన సొంత డబ్బులతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయానికి ఏరువాక పండగ రైతులకు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పండగను ఏటా ప్రతి గ్రామంలో జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు



ధన్వాడ : లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఆదివారం 50 రకాల వైద్య పరీక్షలు చేశారు. భవన నిర్మాణ కార్మికుల శాఖ నేతృత్వంలో లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీ. కృష్ణయ్య , వార్డు సభ్యులు , శిబిరం సీసీ నయీమ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 102 మంది కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ శిబిరాన్ని మళ్లీ నిర్వహించాలని కార్మికులు కోరారు.

ఆలయానికి లక్ష రూపాయల విరాళం



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలోని కొండేటి ఆంజనేయస్వామి ఆలయానికి డీ. ఆర్.విజయ్ కుమార్ లక్ష రూపాయలు విరాళంగా ఆదివారం ఆలయ కమిటీ సభ్యు లకు అందజేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు ఈదన్నా,పెద్ద కిష్టన్న హను మంతు, మల్దకల్, బారాస, నాగరాజు,రంగస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్ములమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆదివారం దర్శించుకొని పత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, ఈవో కవిత, బీఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి, దేవాలయం అధికారులు పాల్గొన్నారు.

